

నైజీరియన్లపై నజర్!

రాష్ట్రంలో మాదకద్రవ్యాల సరఫరా, వినియోగంపై పోలీసు శాఖ నిఘా పెట్టింది. డ్రగ్స్ దందాపై ప్రత్యేకంగా దృష్టి సారించింది.

8లో▸



ప్రభుత్వ తీరుతో ఇబ్బందులు

కొంత మంది పార్టీ మారినంత మాత్రాన బీఆర్ఎస్‌కు ఎలాంటి నష్టం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి వ్యాఖ్యానించారు.

8లో▸



త్యాగానికి ప్రతీక మొహర్రం

హిందూముస్లిం ఐక్యతకు చిహ్నంగా మొహర్రంను నిర్వహిస్తారు. ముస్లిం వీరుల స్మారకార్థం జరుపుకునేదే మొహర్రం.

8లో▸

న్యూస్‌రీల్

'మధ్యాహ్న భోజనం' అక్షయ పాత్రకు అప్పగించొద్దు



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

షాద్‌నగర్: మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్రకు అప్పగించొద్దని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఫరూఖ్‌నగర్ డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలకు అక్షయపాత్ర వారు నాణ్యమైన భోజనం అందించడం లేదని, దీంతో విద్యార్థులు సరిగా తినక వృథాగా పడేయాల్సి వస్తుందని అన్నారు. నాణ్యమైన భోజనం అందించడం ఏజెన్సీల ద్వారానే సాధ్యమన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని కోరారు. బిల్లులు సకాలంలో రాక వారు నగలు తాకట్టు పెట్టి నిత్యావసర సరుకులు కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అంగన్‌వాడీలకు భోజనం అందించే బాధ్యతను అక్షయ పాత్రకు అప్పగిస్తే మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాస్, శ్రీలత, సుమలత, హసీనా బేగం, రెహెనాబేగం, ఖాజా బేగం, హీరు, రఘు ఉన్నారు.

బీసీ ఉద్యోగులంతా ఐక్యతతో ఉండాలి



విగ్రహావిష్కరణలో ఆర్.కృష్ణయ్య తదితరులు

తుర్కయంజాల్: మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి ఆశయాలను కొనసాగిద్దామని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. తుర్కయంజాల్‌లోని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్స్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీ ఉద్యోగులంతా ఐక్యతతో ఉండాలని, మెరిట్ ఆధారంగా ప్రమోషన్లు పొందాలని సూచించారు. కార్యక్రమంలో డీఈ యాదగిరి, సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కుమారస్వామి, ముత్యం వెంకన్న గౌడ్, బీసీ ఉద్యోగుల సంఘం కంపెనీ అధ్యక్షుడు పి.యాదగిరి, కార్యదర్శి చంద్రుడు, సరూర్‌నగర్ ఎస్ఈ కరుణాకర్ బాబు, సరూర్‌నగర్ సర్కిల్ కార్యవర్గం సతీష్, సురేందర్, శివ కుమార్, వెంకన్న, సుమన్, ఆంజనేయులు పాల్గొన్నారు.

విస్తరణ.. జరిగేనా?



ఆమనగల్లు పట్టణంలోని హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారి

ఎన్‌హెచ్ 765గా హైదరాబాద్–శ్రీశైలం రోడ్డు

- 2013లో జాతీయ రహదారిగా గుర్తింపు
- రెండు లేన్ల రోడ్డుతో వాహనదారుల పాట్లు
- తరచూ చోటుచేసుకుంటున్న ప్రమాదాలు
- విస్తరణ కోసం ఏళ్లుగా ఎదురుచూపులు

ఆమనగల్లు: హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై నిత్యం రద్దీతో ప్రయాణం ఇబ్బందికరంగా మారింది. విస్తరణ కోసం కొన్నేళ్లుగా వాహనదారులు, ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రహదారిని విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రాన్ని అభ్యర్థించింది. నాలుగులేన్లుగా విస్తరించడానికి కేంద్రం రెండేళ్ల క్రితం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినప్పటికీ నేటికీ నిధులు మాత్రం విడుదల కాలేదు. రెండు లేన్లతో సరి హైదరాబాద్–శ్రీశైలం రహదారిని 2013లో కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారి 765గా గుర్తించింది. హైదరాబాద్–శ్రీశైలం మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని తోకపల్లి వరకు జాతీయ రహదారిగా గుర్తించి రెండు లేన్ల రోడ్డుగా నిర్మించారు. తెలంగాణలోని రంగారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాల పరిధిలో 194 కిలోమీటర్లు, ఆంధ్రప్రదేశ్‌లో 79 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేపట్టారు. దాదాపు రూ.230 కోట్లతో రెండు లేన్ల రోడ్డును చేపట్టారు. అయితే అప్పట్లో రెండు లేన్లకు బదులు నాలుగులేన్ల రోడ్డును నిర్మించాలని కోరినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదు. అప్పటి వాహనాల రద్దీకి అనుగుణంగా రెండు లేన్లు నిర్మించి కడ్తాల్ సమీపంలో హాజీపూర్ వద్ద రెండు టోల్‌గేట్లు ఏర్పాటు చేశారు.

పెరిగిన వాహనాల రద్దీ

ఈ రహదారిపై వాహనాల రద్దీ రోజురోజుకూ పెరిగిపోతోంది. నిత్యం వేలాది వాహనాలు, లక్షలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ప్రతిరోజు దాదాపు 8 వేల వాహనాల రోడ్డుపై ప్రయాణిస్తున్నాయి. శని, ఆదివారాలు రద్దీ మరింత పెరిగిపోతుంది. పెరిగిన రద్దీకి అనుగుణంగా రోడ్డును విస్తరించాల్సిన అవసరం ఉంది.

చర్యలు కరువు

హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పదుల సంఖ్యలో ప్రయాణికులు మృత్యువాత పడుతుండగా మరెందరో క్షతగాత్రులుగా మారుతున్నారు. పెరిగిన వాహనాల రద్దీకి అనుగుణంగా రోడ్డు లేకపోవడంతో పాటు మధ్యలో డివైడర్ లేకపోవడం కూడా ప్రమాదాలకు కారణమవుతున్నాయి. పదేపదే ప్రమాదాలు జరుగుతున్నా నివారణకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు

అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిని విస్తరించాలని కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు గతంలో జాతీయ రహదారుల శాఖామంత్రి నితిన్‌గడ్కరీని కలిసి ప్రతిపాదనలు అందించారు. ఇప్పటికైనా వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని జాతీయ రహదారిని విస్తరించాలని పలువురు కోరుతున్నారు.

నాలుగు లేన్లకు విజ్ఞప్తి

జాతీయ రహదారికి అనుసంధానంగా కేంద్ర ప్రభుత్వం కల్వకుర్తి సమీపంలోని కొట్ర గేటు నుంచి కొల్లాపూర్‌లోని సోమశిల మీదుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల వరకు నూతనంగా నిర్మించే జాతీయ రహదారిని 167కెగా గుర్తించారు. కొత్తగా నిర్మించే జాతీయ రహదారితో హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే వాహనాలకు దాదాపు 90 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. నూతనంగా నిర్మించే జాతీయ రహదారికి హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారి అనుసంధానంగా ఉండటంతో హైదరాబాద్ నుంచి కల్వకుర్తి వరకు నాలుగులేన్ల రోడ్డు నిర్మించాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



హైదరాబాద్‌లో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శశాంక

రైతుల త్యాగాలు ఆదర్శం

ధరణి కమిటీ సభ్యుడు కోదండరెడ్డి

కందుకూరు: రైతుల త్యాగాలతోనే ఏ ప్రాజెక్టయినా ఏర్పాటు చేయడం సాధ్యమవుతుందని ధరణి కమిటీ సభ్యుడు ఎం.కోదండరెడ్డి అభిప్రాయపడ్డారు. కందుకూరు ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం ఆర్డీఓ సూరజ్‌కుమార్, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డితో కలిసి మీర్‌ఖాన్‌పేట రెవెన్యూ సర్వే నంబర్లు 112 నుంచి 114, 118, 119 లలో భూమి ఉన్న రైతులతో భూసేకరణకు సంబంధించి సమావేశమయ్యా రు. ఈ సందర్భంగా రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. వావిళ్లకుంటతండాకు చెందిన గిరిజన రైతులు తమ భూమి తండాకు పక్కనే ఉందని, ఆ భూములు ఇస్తే ఉపాధి కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు రైతులు మాత్రం తమకు భూమికి బదులు భూమి ఇవ్వాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా రైతుల త్యాగం దేశానికే ఆదర్శవంతమైందన్నారు. ఈ ప్రాంతంలో ఫార్మాసిటీకి బదులు ఐటీ, మెడికల్, విద్య, ఉపాధికి సంబంధించిన సంస్థలను నెలకొల్పడానికి సీఎం రేవంత్‌రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. పరిహారం విషయంలో ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా సీఎం దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు కేటాయించిన ప్లాట్లకు సంబంధించిన లేఅవుట్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ గోపాల్, జెడ్పీటీసీ మాజీ సభ్యులు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, నాయకులు, రైతులు కృష్ణ నాయక్, చిర్ర సాయిలు, రూప్లానాయక్, ఎ.సత్యనారాయణ, సత్యనారాయణరెడ్డి, కాకి నర్సింహ, హన్మంత్‌రెడ్డి, ఎస్.పాండు, శ్రీధర్ పాల్గొన్నారు.



కందుకూరు ఆర్డీఓ కార్యాలయంలో రైతులతో మాట్లాడుతున్న కోదండరెడ్డి



'ఐఫా' స్టార్స్

సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ 'ఐఫా అవార్డ్స్ 2024'కు సర్వం సిద్ధమైంది. మంగళవారం నగరంలోని హెచ్ఐసీసీ వేదికగా ఏర్పాటు చేసిన ప్రారంభ వేడుకల్లో పలువురు తెలుగు, తమిళ, మలయాళీ, కన్నడ సినీ తారలు తళుక్కుమన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి



నేదునూరులో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి

కందుకూరు: రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం పని చేస్తోందని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని నేదునూరు, బాచుపల్లి గ్రామాల్లో మంగళవారం ఆమె స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యటించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా నేరవేరుస్తోందని తెలిపారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని ఇచ్చిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు అమలు చేస్తున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ పూర్తిగా చేయకుండా మోసం చేసిందన్నారు. గడీల పాలన పోయి ప్రజాపాలన జరుగుతోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. డ్వాక్రా మహిళలతో మాట్లాడి రుణాలు తీసుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, అఫ్జల్‌బేగ్, కృష్ణ, యుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ కదలిక!

- ఫార్మాసిటీ రోడ్డు విస్తరణపై రోడ్డు భవనాల శాఖ దృష్టి
- విస్తరణ జరిగే ప్రాంతంలో గుర్తుగా పాతిన ఎర్రజెండాలు
- భూములు కోల్పోయే రైతులకు పరిహారం చెల్లింపుపై సానుకూలంగా సర్కార్



రోడ్డు విస్తరణ కోసం యాచారం తిరుమల దేవుని గుట్ట పక్కన పాతిన ఎర్రజెండాలు

యాచారం: ఫార్మాసిటీ రోడ్డు విస్తరణకు మళ్లీ కదలిక వచ్చింది. రేవంత్‌రెడ్డి సర్కార్ ఫార్మాసిటీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించినప్పటికీ అధికారిక ఉత్తర్వులు వెలువడకపోవడంతో రోడ్డు విస్తరణపై రోడ్డు భవనాల శాఖ దృష్టి పెట్టింది. గత బీఆర్ఎస్ సర్కార్ మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల పరిధిలో 19,333 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ఫార్మాసిటీకి అటు శ్రీశైలం హైవే నుంచి ఇటు నాగార్జునసాగర్ హైవే వరకు వంద అడుగుల రోడ్డును విస్తరించాలని నిర్ణయించింది. అప్పట్లో టీఎస్ఐఐసీ రూ.250 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసింది. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని శ్రీశైలం–హైదరాబాద్ హైవే నుంచి మీరాఖాన్‌పేట వరకు దాదాపు 12 కిలోమీటర్ల మేర వంద అడుగుల రోడ్డును కొద్ది దూరం మినహా సింహభాగం పూర్తి చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని నాగార్జునసాగర్–హైదరాబాద్ రహదారి నుంచి మీరాఖాన్‌పేట వరకు విస్తరణకు గ్రహణం పట్టింది. విస్తరణలో భూములు కోల్పోయే రైతులకు పరిహారం చెల్లింపు విషయంలో స్పష్టత లేకపోవడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమైంది. నందివనపర్తిలో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన అధికారులపై తిరగబడడం.. పోలీసులు లాఠీచార్జి చేయడం.. కేసులు నమోదు చేయడంతో తీవ్ర వ్యతిరేకత వచ్చింది.

రూట్ మ్యాప్ సిద్ధం

తాజాగా రెండు రోజుల క్రితం రోడ్డు భవనాల శాఖ సీఈ మోహన్‌నాయక్, ఎస్ఈ బీవీరావు, ఈఈ మధుసూదన్, డీఈ సీతారాం, ఏఈ శ్రీహరి తదితరులు మీరాఖాన్‌పేట నుంచి యాచారం వరకు వెడల్పు చేసే రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. విస్తరణ చేసే ప్రాంతం నుంచి గుర్తుగా ఎర్రజెండాలు పాతారు. నాగార్జునసాగర్–హైదరాబాద్ హైవే నుంచి మీరాఖాన్‌పేట వరకు రోడ్డు విస్తరణ మార్గాన్ని గతంలోనే రెవెన్యూ, రోడ్డు భవనాల శాఖ సర్వే చేసింది. ప్రస్తుతమున్న యాచారం–మీరాఖాన్‌పేట రోడ్డుకు ఇటు, అటు విస్తరణకు గాను 78 నుంచి 111 ఎకరాల భూమి పోతుందని అధికారులు తేల్చారు. మధ్యలో ఉండే డివైడర్ నుంచి అటు, ఇటు 50 అడుగులు విస్తరించాలని నిర్ణయించారు. మొగుళ్లవంపు నుంచి యాచారంలోని అంబేడ్కర్ చౌరస్తా వరకు వంద అడుగులుగా విస్తరిస్తే దుకాణ సముదాయాలు కూల్చే అవకాశం ఉంటుందని వ్యాపారులు వ్యతిరేకించారు. ఈ క్రమంలో రోడ్డు భవనాల శాఖ నందివనపర్తి ముఖద్వారం నుంచి నేరుగా యాచారంలోని తిరుమల దేవునిగుట్ట సమీపం నుంచి సాగర్ హైవేకు కలిపేలా రూట్ మ్యాప్ సిద్ధం చేసింది. తిరుమల దేవునిగుట్ట సమీపంలో పెద్ద జంక్షన్ ఏర్పాటు చేసేలా ప్లాన్ చేశారు.

కేసులు కొట్టేయాలి



అప్పట్లో అధికారులు దురుసుగా వ్యవహరించారు. న్యాయమైన పరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేసినా మా మాట కూడా వినలేదు. పైగా పోలీసులతో లాఠీచార్జి చేయించారు. 15 మందికి పైగా రైతులు, రాజకీయ నాయకులపై కేసులుపెట్టి జైళ్లకు పంపారు. రోడ్డు విస్తరణకు ముందు అక్రమ కేసులను కొట్టేయాలి.

– గోగికార్ రమేష్, రైతు, నందివనపర్తి

త్వరలో నిర్ణయం



మీరాఖాన్‌పేట నుంచి యాచారం వరకు రోడ్డు విస్తరణలో భాగంగా కొద్ది రోజుల క్రితం ఉన్నతాధికారులు వచ్చి పరిశీలించారు. యాచారంలోని తిరుమల దేవుని గుట్ట సాగర్‌రోడ్డు పక్కన గుర్తు కోసం ఎర్రజెండాలు పాతాం. విస్తరణపై త్వరలో ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

–శ్రీహరి, రోడ్డు భవనాల శాఖ ఏఈ, ఫార్మాసిటీ రోడ్డు విస్తరణ పర్యవేక్షకుడు

భూములివ్వడానికి రైతులు ఓకే

న్యాయమైన పరిహారం చెల్లిస్తే రోడ్డు విస్తరణకు కావాల్సిన భూములు ఇవ్వడానికి తమకు అభ్యంతరం లేదని రైతులు అంటున్నారు. గతంలో కేసీఆర్ సర్కార్ ఎకరాకు రూ.16 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు పరిహారం చెల్లించేలా ముందుకు వచ్చింది. మరోవైపు తిరుమల దేవుని గుట్ట సమీపంలోని హెచ్ఎండీఏ వెంచర్‌లోంచి వంద అడుగుల రోడ్డు మార్గాన్ని తీస్తుండడంతో దాదాపు 50 మందికిపైగా కొనుగోలుదారులు తమ ప్లాట్లను కోల్పోయే అవకాశం ఉంటుంది. వారికి ఏ విధంగా పరిహారం చెల్లిస్తారో స్పష్టత రావాల్సి ఉంది.

చిన్నారికి పెద్ద కష్టం

- బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న అలిజా ఫాతిమా
- ఆపరేషన్, చికిత్స కోసం రూ.9 లక్షలు ఖర్చు చేసిన తండ్రి
- మరో రూ.20 లక్షల బిల్లులు పెండింగ్
- ఆర్థిక సాయం కోసం అభ్యర్థన



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అలిజా ఫాతిమా

చేవెళ్ల: బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న రెండున్నరేళ్ల చిన్నారిని రక్షించుకునేందుకు.. డ్రైవర్‌గా పని చేసే ఓ పేద తండ్రి ఆర్థిక స్థోమత సరిపోవడం లేదు. ఇప్పటి వరకు చికిత్స కోసం రూ.29.09 లక్షల బిల్లు అయింది. ఇందులో రూ.9 లక్షలు చెల్లించగా.. మరో రూ.20 లక్షలు కట్టాల్సి ఉంది. ఆపరేషన్, మందుల కోసం రూ.10 లక్షల నుంచి రూ.13 లక్షల వరకు ఖర్చవుతాయని చెప్పడంతో పాపను ఆస్పత్రిలో చేర్పించాడు. కానీ ఈ మొత్తం రెండింతలకు పైగా కావడంతో తన కూతురు వైద్యానికి తోచిన సాయం చేయాలని మంగళవారం సోషల్ మీడియా, మీడియా వేదికగా వేడుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. చేవెళ్లలోని భగత్ సింగ్‌నగర్ కాలనీకి చెందిన మహ్మద్ ఆరిఫ్ ఓ ప్రైవేట్ కంపెనీలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి ఇద్దరు కొడుకులు, ఓ కూతురు సంతానం. రెండున్నరేళ్ల పాప అలిజా ఫాతిమాకు ఆరోగ్యం బాగోలేకపోవటంతో ఆస్పత్రిలో చూపించగా బ్రెయిన్ ట్యూమర్‌గా తేలింది. నెల రోజులుగా దవాఖానాల చుట్టూ తిరుగుతున్నాడు. ప్రస్తుతం చిన్నారి నగరంలోని గ్లేన్ ఫీల్డ్ మల్లారెడ్డి బ్రెయిన్, హార్ట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. జూన్ 3న పాపకు ఆపరేషన్ చేశారు. అయినప్పటికీ చిన్నారి పూర్తి స్థాయిలో కోలుకోలేదు. ఆస్పత్రిలో రూ.20 లక్షల బిల్లు చెల్లించాల్సి ఉందని, ఆరు నెలలు గడిచే వరకూ పాప విషయంలో ఎలాంటి గ్యారంటీ ఇవ్వలేమని ఆస్పత్రి వర్గాలు చెబుతున్నాయని వాపోయాడు. పాపను కాపాడుకునేందుకు శక్తికి మించి ఖర్చు చేస్తున్నానని.. పెద్ద మొత్తంలో డబ్బు అవసరమవుతున్న నేపథ్యంలో ఏం చేయాలో తోచక దయార్థ హృదయాల చేయూతను అర్థిస్తున్నానని ఆవేదన వ్యక్తంచేశాడు. వాట్సాప్‌తో పాటు ఇతర సామాజిక మాధ్యమాల్లో ఆరిఫ్ బాధను గమనించిన వారు తమకు తోచిన సాయం చేస్తున్నారు. పాప ప్రాణం నిలిపేందుకు ఫోన్ పే నంబర్లలో (891 989 9983, 998 970 4383) సంప్రదించాలని కోరారు. ఆస్పత్రి బిల్లులు చూసి, ఆస్పత్రి వర్గాలతో మాట్లాడి సాయం చేయాలని వేడుకున్నాడు.

చోరీకి యత్నం.. పట్టుబడి ఒళ్లంతా హూనం

యాచారం: బంగారు పుస్తెలతాడును ఓ మహిళ మెడలోంచి అపహరించడానికి యత్నించిన ఇద్దరు దొంగలను గ్రామస్తులు వెంబడించి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. స్థానికుల వివరాల ప్రకారం.. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉండే కిషోర్, రమేష్ మంగళవారం మధ్యాహ్నం యాచారం గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన మొగుళ్లవంపులో పొలం పనుల్లో ఉన్న చిప్పలపల్లి రజితతో మాటలు కలిపారు. సదరు యువకులు ఆమె మెడలో ఉన్న మూడున్నర తులాల బంగారు పుస్తెలతాడును లాక్కుని చెట్ల పొదలో పడేశారు. రజిత గట్టిగా కేకలు వేయడంతో చుట్టు పక్కల రైతులు అక్కడికి చేరుకొని పరారవుతున్న కిషోర్, రమేష్‌లను పట్టుకొని చితకబాదారు. అనంతరం పోలీసులకు పట్టించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యాచారం సీఐ శంకర్‌కుమార్ తెలిపారు.

AUCTION NOTICE

IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE , RANGA REDDY DISTRICT, AT L.B.NAGAR

E.P.184/2016 IN A.A.206/2012

Between:
M/s. SHRIRAM TRANSPORT FINANCE COMPANY LIMITED ... DHr
And:
Sri. Venkateswara Transport Corporation and another ... JDr's

SALE OF IMMOVABLE PROPERTY

The General Public/ Interested bidders are hereby informed that in the above E.P. the below mentioned immovable property belonging to Judgment Debtor herein is ordered for Sale in an open court auction, the said auction is to be held on **30-07-2024** in the premises of II Additional District Judge Ranga Reddy District at L.B. Nagar at **10:30 AM.**

Therefore whoever is interest in purchasing the said property can attend and participate in the bid which is pen to one and all personally or through an authorized agent.

Conditions of the Sale:

1. The upset price of the said property will be fixed by the Honorable II Additional District Judge, Ranga Reddy District at L.B.Nagar at the time of commencement of Auction.
2. The highest bidder shall be declared to the purchaser of the schedule mentioned property provided always that he is legally qualified to bid and provided that it shall be the discretion of the court or officer holding the sale to be decline acceptance of the highest bid when the price offered appears so clearly indicate as to make it advisable to do so.
3. The Successful bidder shall have to deposit poundage charges @ 3 % of the bid amount immediately after having been declared as the successful bidder in addition to the same, the successful bidder will also have to deposit 25 % of the bid amount on the same day. The poundage charges will be adjusted in the final bid amount.
4. In the event of default of payment of the poundage charges and the 25% of the bid amount, the deposit shall stand forfeited and the successful bidder shall be liable for such action to be taken by the Court as deemed fit and proper.
5. The balance bid amount shall be paid by the successful bidder within fifteen days from the bid failing which the bidder shall be liable for such action to be taken by the court as deemed fit and proper.

SCHEDULE OF THE PROPERTY

Schedules of Immovable Property belongs to 1st JDR Purchased Under Sale Deeds No.4518/2009 & 4519/2009 of SRO Maheshwaram.

SCHEDULE - A:
Ranga Reddy District, Maheshwaram S.R.O. & Mandal, Nagireddipalle Village, Survey No.57/D, 58/F, Agricultural dry land out of an extent of 86 Guntas Agricultural Dry land bounded by
East : Agricultural Land of Sudhakar Reddy and Bhaskar Reddy
South : Agricultural Land of Gollapally Bal Reddy and Srinivas Reddy
West : Agricultural Land of Kasha Mallaiah and Medde Mohan Reddy
North : Agricultural Land of Keshani Pentaiah

SCHEDULE - B :
Ranga Reddy District Maheshwaram S.R.O. & Mandal, Nagireddipale Village, Survey No.68/5, Agricultural dry land out of an extent of 71 Guntas Agricultural Dry Land bounded by
East : Agricultural Land of K.V.R. Projects Pvt.Ltd
South : Agricultural Land of Pentaiah
West : Agricultural Land of Yadaiah and others
North : Bata

// BY ORDER OF THE COURT//

Sd/-Y.LAKNA REDDY, P.ANASUYA GOUD, RANGA NEHRU, ADVOCATES.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

మొయినాబాద్: బైక్ అదుపు తప్పి పడిపోయిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గండిపేటకు చెందిన శ్రీనివాస్(32) ఈ నెల 14న తన బైక్‌పై పని నిమిత్తం మొయినాబాద్‌కు వచ్చాడు. పని ముగించుకుని తిరిగి గండిపేటకు వెళ్తున్నాడు. మార్గమధ్యలో ఆయన హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై హిమాయత్‌నగర్ చౌరస్తా సమీపంలోని స్వామినారాయణ్ గురుకుల పాఠశాల ముందు బైక్ అదుపుతప్పి పడిపోయాడు. దీంతో శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్సకోసం నగరంలోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మధ్యాహ్నం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: SHADNAGAR
IA. 439 of 2024
in O.S. 504/2022

Between:
G.Chendrashekar Reddy ...Plaintiff
and
Kethavath Vijji & Another ...Defendants

1. Kethavath Vijji D/o Tulsia W/o Veerya, Age 56 Yrs - R/o Thirmalapur Thanda, Rajapur Mandal, Mahabubnagar Dist.
2. Pathlavath Sakru S/o Laxman- Age 47 Yrs. R/o Veljerla Village, Farooq nagar Mandal, Ranga Reddy Dist.

Default 1&2

NOTICE

Where as the Plaintiff filed a suit for specific performence and execute a sale deed in fever of plaintiff.

The notice of the defendants in ordinary way of service, due to thier residences were returned unserved. Hence this proclamation is hearby issued against the defendants 1&2 should uppear Personally or throgh their advocate on 24-07-2024 at 10:30am Take Notice that in default their appearance failing which the matter will be heard and determined in absence of defendants 1&2.

// BY ORDER OF THE COURT //

CHENDI MAHENDER REDDY Advocate
Shadnagar, R.R. Dist
Mobile : 9848390979

నైజీరియన్లపై నజర్!

- పాత నేరస్తులు, విమానాశ్రయాల్లో రాకపోకలపై ఆరా
- గడువు ముగిసినా ఏళ్ల తరబడి అక్రమంగా తిష్ట
- మెట్రో నగరాలే లక్ష్యంగా డ్రగ్స్ దందా
- సెలబ్రిటీలు, బడా వ్యాపారులేకస్టమర్లు



సాక్షి, సిటీబ్యూరో: రాష్ట్రంలో మాదకద్రవ్యాల సరఫరా, వినియోగంపై పోలీసు శాఖ నిఘా పెట్టింది. డ్రగ్స్ దందాను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించింది. ప్రత్యేకించి నైజీరియన్లపై నజర్ పెట్టింది. పరారీలో ఉన్న నిందితులు, విమానాశ్రయాల్లో రాకపోకలపై ఆరా తీస్తోంది. తాజాగా సైబరాబాద్ పోలీసులు ఛేదించిన అంతర్జాతీయ డ్రగ్ రాకెట్ కేసులో చిక్కిన ఇద్దరు నైజీరియన్లు తరచూ హైదరాబాద్‌కు రాకపోకలు సాగించినట్లు గుర్తించారు. దీంతో అనోహా బ్లెస్సింగ్, అజీజ్ నోహీమ్ అడెషోలా కదలికలపై పోలీసులు నిఘా పెట్టి, రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆఫ్రికన్ దేశాల నుంచి ఎక్కువ మంది టూరిస్టు, స్టడీ, మెడికల్ వీసాలపై ఇండియాకు వస్తున్నారు. వీసా గడువు ముగిసిన తర్వాత కూడా ఇక్కడే అక్రమంగా ఉంటూ డ్రగ్స్ దందా, సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. నైజీరియా, సూడాన్, సోమాలియా, ఘనా దేశాలవారే ఇక్కడ అక్రమంగా ఉంటున్నారని అధికారులు చెబుతున్నారు. లంగర్‌హౌస్, హైదర్షాకోట, మెహిదీపట్నం, రాజేంద్రనగర్, బండ్లగూడ ప్రాంతాల్లో ఎక్కువగా ఆఫ్రికన్ దేశాల వారు ఉన్నారు. పోలీసుల కళ్లుగప్పి గోవా, ముంబై, బెంగళూరు, హైదరాబాద్ వంటి మెట్రో నగరాలలో మకాం మారుస్తూ.. ఎండీఎంఏ, హెరాయిన్, కొకైన్ వంటి మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తున్నారు. సినీనటులు, క్రీడాకారులు, బడా వ్యాపారులకు డ్రగ్స్ విక్రయిస్తున్నారు.

రైళ్లు, బస్సుల్లో ప్రయాణం..

ఎయిర్‌పోర్టులో ఉండే ఫారినర్స్ వింగ్ విదేశీ ప్రయాణికుల వివరాలను సేకరించి స్పెషల్ బ్రాంచ్‌కు పంపిస్తుంది. వీసా గడువు ముగిసిన వారు తిరిగి వెళ్లిపోయారా లేదా అని పోలీసులు ఆరా తీసి వెనక్కి పంపిస్తుంటారు. అయితే ముంబై, ఢిల్లీ, బెంగళూరు విమానాశ్రయాల్లో దిగి రైలు, బస్సు మార్గాల ద్వారా హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు.

స్పెషల్ బ్యూరోల ఫోకస్..

రాష్ట్రంలో మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగంపై తెలంగాణ నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో(టీజీ న్యాబ్) స్పెషల్ ఫోకస్ పెట్టింది. గ్రేటర్‌లోని మూడు పోలీసు కమిషనరేట్లలో ఉన్న విదేశీయుల వివరాలను సేకరించి, వారి కదలికలపై నిఘా పెడుతున్నారు. ఇమ్మిగ్రేషన్, ఫారిన్ రీజినల్ రిజిస్ట్రేషన్ అధికారులతో కలిసి జాయింట్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. పబ్స్‌తోపాటు సిటీలో ఎక్కడ డ్రగ్స్ పట్టుబడినా నైజీరియన్ల లింకులు బయటపడుతున్నాయి. సిటీలో సంచలనం సృష్టించిన డ్రగ్స్ కేసులో ప్రధాన డ్రగ్స్ సప్లయర్ టోనీ కూడా నైజీరియనే కావడం గమనార్హం. గోవాకు చెందిన మోస్ట్ వాంటెడ్ సప్లయర్ ఎడ్విన్ నూన్స్, చుకుమెకా, ఎన్వుచుక్వు గాడ్విన్ ఇఫెనీ, ఓజెంగ్వా ఇమ్మాన్యుయేల్ ఒసోండు, మహమ్మద్ తోయిరు బకారి, విక్టర్ చుక్వా, ఒజిగ్బో తోచుక్వు, ఒబిబులు చిమ డార్లింగ్‌టన్, చిజియోకో ఉచెచుక్వి అలియాస్ పీటర్ వంటి నైజీరియన్లు పోలీసులకు చిక్కిన వారిలో ఉన్నారు.

డ్రగ్స్ కేసులో 18 మందికి రిమాండ్

- ఏ-1గా నైజీరియన్ మహిళ
- ఏ-6గా అమన్‌ప్రీత్‌సింగ్

మణికొండ: నైజీరియా నుంచి గోవా, ముంబై, ఢిల్లీల మీదుగా డ్రగ్స్ తరలించి హైదరాబాద్‌లో విక్రయిస్తూ కోట్లాది రూపాయలు సంపాదిస్తున్న 18 మంది సభ్యుల ముఠాను నార్సింగి, రాజేంద్రనగర్ డివిజన్ ఎస్‌ఓటీ, మాదకద్రవ్యాల నిరోధక శాఖల పోలీసులు మంగళవారం రిమాండ్‌కు తరలించారు. సోమవారం వారిని నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్, విశాల్‌నగర్ కాలనీలోని జెనాబ్ ఫోర్ట్ వ్యూ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెంబర్ 202లో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. నిందితుల నుంచి రూ.2 కోట్ల విలువ చేసే 199.10 గ్రాముల కొకైన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకోగా, మంగళవారం గోల్కొండ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. డ్రగ్స్ కొనుగోలు చేసిన 13 మందిలో ఆరుగురికి పాజిటివ్ అని వచ్చింది. అనంతరం నిందితులను రాజేంద్రనగర్‌లోని కోర్టులో హాజరుపరిచారు.



నిందితులను కోర్టుకు తరలిస్తున్న పోలీసులు

డ్రగ్స్ సరఫరా దారులు వీరే...

డ్రగ్స్ కేసులో ఏ1గా అనోహ బ్లెస్సింగ్ అనే మహిళ, ఏ2గా నిజాం కళాశాలలో బీకాం ఫైనలియర్ చదువుతున్న అజీజ్ నోహీమ్ అడేషోలా, ఏ3గా బెంగుళూరుకు చెందిన అల్లం సత్యవెంకట గౌతమ్, ఏ4గా బోరబండకు చెందిన సానబోయిన వరుణ్‌కుమార్, ఏ5గా ఈవెంట్ కొరియోగ్రాఫర్ మహ్మద్ మహబూబ్ షరీఫ్ ఉన్నారని, వీరంతా డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నారని పోలీసులు ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. కాగా, సినీహీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్ తమ్ముడు అమన్ ప్రీత్‌సింగ్, ఫిల్మ్‌నగర్‌కు చెందిన కిషన్ రాతీ, బంజారాహిల్స్‌కు చెందిన అని, గచ్చిబౌలికి చెందిన యశ్వంత్ గాడె, జూబ్లీహిల్స్‌కు చెందిన ఆలుగడ్డల రోహిత్, గండిపేటకు చెందిన శ్రీచరణ్, బంజారాహిల్స్‌కు చెందిన ప్రసాద్, ఫిల్మ్‌నగర్‌కు చెందిన హృతిక్‌కుమార్, పంజగుట్టకు చెందిన నిఖిల్ ధావన్, గచ్చిబౌలికి చెందిన మధురాజు, రఘు, కనుమూరి కృష్ణంరాజు, వెంకట సత్యనారాయణ డ్రగ్స్ వినియోగిస్తున్నవారిలో ఉన్నారని తెలిపారు. వీరి పేర్లను ఏ6 నుంచి ఏ18 వరకు కేసులో పొందుపరిచారు. వీరి నుంచి 10 సెల్ ఫోన్‌లు, రెండు ద్విచక్రవాహనాలు, ఓ పాస్‌పోర్టును సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE

■ గజం 2500/- రూ.కే విజయవాడ హైవే నార్కట్‌పల్లి దగ్గర పెద్దరోడ్ ప్రక్కన ఫామ్‌ల్యాండ్ వెంచర్‌లో స్విమ్మింగ్‌పూల్, ఫామ్‌హౌస్, ఎర్రచందనం మరియు పండ్ల మొక్కలతో 1210 గజాల (10గుంటలు) ప్లాట్స్ కలవు. సంప్ర: 96666 95886 [G-3160]

■ షాద్‌నగర్ @ కేశంపేట్ టౌన్ లో DTCP లేఅవుట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు. సంప్ర: 9949695027 [H-375]

■ నల్లగొండ జిల్లా, నార్కట్‌పల్లి మండలం, నార్కట్‌పల్లి-మోత్కూర్ హైవే గ్రామం జువ్విగూడెం వద్ద అన్ని అనుమతులతో పూర్తిగా అన్ని వసతులతో అభివృద్ధి చేసిన ఎ. 4-20 గుంటలలో DTCP Final అప్రూవ్డ్ లేఅవుట్ వెంచర్ మొత్తం అమ్మకమునకు కలదు. సంప్ర. 9182208391, 6300722067. [YA-15518]

■ శ్రీశైలం హైవే RRR దగ్గరలో DTCP + ఫామ్ ల్యాండ్ ప్లాట్లు కలవు. ఇప్పుడు గజం 7,000 రూ.లు గల ప్లాట్లు కేవలం 5,000+3,500 రూపాయలకు మాత్రమే గజం ఇవ్వబడును. ఫోన్: 9177619716 [HA-14403]

Services

FOR SALE

■ Running Restaurant is For Sale at Ameerpet, Contact: 8074556559 [HA-32438]

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్:9100329739 [H-800433]

BUSINESS OFFER

■ ICF కార్పొరేషన్ అగ్రికల్చర్, బిజినెస్, పర్సనల్, ఎడ్యుకేషన్, ప్రాపర్టీ పైన అమౌంట్ ఇవ్వబడును. ఏజెంట్స్ & DMA కావలెను. జీతం + కమీషన్. ఫోన్: 7988242391 [H-189695]

HOME NEEDS

PEST CONTROL

■ ప్రభుత్వ గుర్తింపుగల వి.శారద పెస్ట్ కంట్రోల్ చెదలు, 2 BHK 3000, 3 BHK 4000, బొద్దింకలు, బల్లులు వాసనలేని జెల్ స్ప్రే. ఫోన్: 7993180649 [HA-97925]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Harishchandra Damodhar Wattamwar S/o Damodhar Manik Rao Wattamwar R/o Dengloor Road Nai, Ambadi, Vikas Nagar, Udgir, Latur, Maharashtra - 413517. Presently Staying in Hyderabad, Telangana, have declared H C Wattamwar & Harishchandra Damodhar Wattamwar Both These belongs to one and Same dt of Birth: 8 /10/1968. vide affidavit dated 12th July 2024. for all records [H-778897]

■ I, Annapoorna Jena, W/o Kamal Kant Jena, aged 58 years, R/o Plot 67, Jai Hind Enclave, Madhapur, Hyderabad, Telangana - 500081, changed my name from Kommoju Annapurna Devi to Annapoorna Jena vide affidavit dated 12 July 2024, sworn before notary B. Agaiah [HA-15651]

■ I, JESHURUN Nikhil Chauhan, D/o Nikhil N Chauhan born on 28/01/2003 residing at Flat No 1101, B Block, Sterling Heights, Medchal, Gundlapochampalle - 500014, have changed my name to Jeshurun Chauhan vide affidavit dated 6/7/2022 at Hyderabad [HA-02789]

■ I, Hemalaha W/o Umapathy R/o 1-19-168/29/7 Dinakar Nagar Secunderabad, have changed my name to U Hemalatha [HA-36338]

OLD AGE HOME

■ వృద్ధులు, Rtd ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, 24/7 మెడికల్ సర్వీస్. మేడిపల్లి, ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల్ 'x' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083 [H-778833]

Wanted

■ TS & AP అన్ని జిల్లా & మండలాల్లో రిసెప్షన్, టెలికాలర్స్, ఆన్‌లైన్ న్యూస్ రీడర్స్, రిపోర్టర్లు, యాంకర్స్, ఆర్టిస్టులు, వీడియో ఎడిటింగ్ - (ఫ్రీ ట్రైనింగ్) ఆ-బాయ్, డ్రైవర్లు, సూ॥వైజర్స్, ఆయాలు, కుక్స్, హెల్పర్స్, Age: 18-72 జీ॥ 15-18K ఫ్రీ హాస్టల్. ఫోన్: 9505288777 [H-796608]

■ Wanted Graduate or Inter School Assistants, SWEEPER, Watchman. Contact Sterling Model School. Kallakal, Medchal Road. Ph: 8019130160 [HA-32445]

■ URGENT REQUIREMENT for 50 – M/F Telecallers (upto 20K) + Incentives & 2- Marketing Executives (Male) for Health Care Company @ Bowenpally, Sec-bad. Contact us: 9550400445. Walk in or Send resume to starhealth7416@gmail.com [HA-924]

FACULTY TEACHERS

■ Wanted Telugu, Hindi Teacher For I-VII Note Book School, Attapur. Ph: 9959711549 [HA-14405]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లైయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు — జోన్ సెంటర్స్

సాక్షి క్లాసిఫైడ్స్
3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక : జతపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9912225453
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

అంబేడ్కర్ అభయ హస్తం అమలుకు వినతి

శంషాబాద్: ఎస్సీ, ఎస్టీ యువతకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అంబేడ్కర్ అభయ హస్తం పథకం నుంచి ఇచ్చే రూ. 12 లక్షలను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంకు ఆయన వినతి పత్రాన్ని అందజేశారు.

ఆవు దూడల పట్టివేత

యాచారం: నాగార్జునసాగర్–హైదరాబాద్ రహదారిపై అక్రమంగా తరలిస్తున్న ఆవు దూడలను యాచారం పోలీసులు పట్టివేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి సోమవారం అర్ధరాత్రి ఓ ప్రైవేట్ వాహనంలో తొమ్మిది ఆవు దూడలను తుక్కుగూడకు తరలిస్తుండగా గునుగల్ గేట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

ప్రభుత్వ తీరుతో నిరుద్యోగులకు ఇబ్బందులు



ఎమ్మెల్యే సబితారెడ్డితో షాబాద్ బీఆర్ఎస్ నాయకులు

మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి

షాబాద్: కొంత మంది పార్టీ మారినంత మాత్రాన ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి వ్యాఖ్యానించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో లక్షలాది మంది కార్యకర్తలు పని చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె బీఆర్ఎస్ పార్టీ షాబాద్ మండల నాయకులకు చెప్పారు. నగరంలోని ఆమె నివాసంలో మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి సబితారెడ్డి, కార్తీక్‌రెడ్డిలను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వంలో ప్రజలు, నిరుద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసే వారికి భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. చేవెళ్ల ప్రాంత ప్రజలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. ఆమెను కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, చాంద్‌పాషా, యాదయ్య, దర్శన్, మల్లేష్, శేఖర్, కృష్ణగౌడ్, భూపాల్‌రెడ్డి, రాజుగౌడ్, అవిలాష్‌గౌడ్, గోపాల్, రామస్వామి, ప్రశాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

గ్యాంగ్‌రేప్ కేసులో ఇద్దరి అరెస్టు

అల్వాల్: వివాహితపై అత్యాచారానికి పాల్పడిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి మంగళవారం అల్వాల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 12న ఓ వివాహిత అల్వాల్‌కి వచ్చి ఆటోలో తిరుగు ప్రయాణమైంది. లోతుకుంట మద్యంషాపు వద్ద సాయికిరణ్ (28), సలీం (40) ఆటో ఎక్కారు. తాము ముందు స్టాప్‌లో దిగిపోతామంటూ నమ్మబలికారు. కొద్దిదూరం వెళ్లాక ఆటోడ్రైవర్‌ను బెదిరించి లోతుకుంటలోని ఖాళీప్రదేశానికి తీసుకువెళ్లారు. అక్కడ ఉన్న బొలెరో వాహనంలోకి ఆమెను సాయికిరణ్ బలవంతంగా తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. సలీం అతడికి సహకరించాడు. మహిళ తప్పించుకుని ప్రధాన రహదారిపైకి వచ్చి ఇతరుల సాయంతో బొల్లారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసుకున్న పోలీసులు కేసును శనివారం అల్వాల్ పోలీసులకు బదిలీ చేశారు. పోలీసులు దర్యాప్తు చేపట్టి ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు.



వివరాలు వెల్లడిస్తున్న మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి



కుమ్మరిగూడలో ప్రతిష్ఠించిన పీర్లు



బోడంపహాడ్‌లో పీర్ల వద్ద చిన్నారులు

త్యాగానికి ప్రతీక మొహర్రం

హిందూముస్లిం ఐక్యతకు చిహ్నం

షాబాద్: రాష్ట్రంలో హిందూముస్లిం ఐక్యతకు చిహ్నంగా మొహర్రంను నిర్వహిస్తారు. ముస్లిం వీరుల స్మారకార్థం శోకతప్త హృదయాలతో జరుపుకునేదే మొహర్రం. ఇది ఆత్మత్యాగాలను గుర్తుకు తెస్తుంది. మొహర్రం మాసం ఆరంభం రోజున ఇస్లాం నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ప్రజాస్వామ్యం, మానవ హక్కుల కోసం పద్నాలుగు శతాబ్దాల క్రితం జరిగిన చారిత్రక పోరాటం మొహర్రం. వీరులకు ప్రతీకగా పీర్లు అనే హస్తాకృతులను తయారు చేసి వాటిని అలంకరించి ఊరేగిస్తారు. మొహర్రం పురస్కరించుకొని మండలంలోని కుమ్మరిగూడ, తాళ్లపల్లి, సర్దార్‌నగర్, నాగరగూడ, మాచన్‌పల్లి, నాగరకుంట, షాబాద్, బోడంపహాడ్ తదితర గ్రామాలలో హిందూ ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహిస్తారు.

కండక్టర్‌పై విచారణకు ఎండీ సజ్జనార్ ఆదేశం

సాక్షి,సిటీబ్యూరో: ఫరూఖ్‌నగర్ డిపోకు చెందిన బస్సు కండక్టర్ తనతో అసభ్యంగా ప్రవర్తించాడని ఓ యువతి ట్విట్టర్ ఎక్స్ వేదికగా చేసిన ఫిర్యాదుపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నివేదిక ఆధారంగా బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. మహిళల భద్రతల విషయంలో ఏమాత్రం రాజీ పడేది లేదన్నారు. ప్రయాణికుల భద్రత, రక్షణకు ప్రాధాన్యం ఇస్తామని ఎక్స్ వేదికగా ప్రకటించారు. ఆర్టీసీ అధికారుల చొరవతో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని రాయదుర్గం పీఎస్‌లో బాధితురాలు మంగళవారం ఫిర్యాదు చేశారు. బీఎన్ఎస్ సెక్షన్ 75 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైద్యం కోసం వచ్చి.. కుప్పకూలి

ఆర్ఎంపీ వైద్యశాలలో వ్యక్తి మృతి

మంచాల: వైద్యం కోసం ఆర్ఎంపీ వైద్యశాలకు వచ్చిన ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మంచాల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక సీఐ బాబ్యానాయక్ కథనం ప్రకారం.. మండలంలోని తిప్పాయిగూడ గ్రామానికి చెందిన చివరాల కిషన్(45) వృత్తిరీత్యా లారీ డ్రైవర్. మంగళవారం ఉదయం ఆయన కడుపు నొప్పితో బాధపడుతూ మంచాల గ్రామంలోని ఓ ఆర్ఎంపీ వైద్యశాలకు వచ్చాడు. అక్కడే వాంతులు, విరేచనాలు కావడంతో వాష్‌రూంకు వెళ్లాడు. అందులోనే కుప్పకూలి మృతిచెందాడు. ఈ మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

కుళ్లిన స్థితిలో మహిళ మృతదేహం

వేములనర్వలో ఘటన

కేశంపేట: గుర్తు తెలియని మహిళ మృతదేహం మండలంలోని వేములనర్వ గ్రామంలో మంగళవారం కలకలం రేపింది. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు.. గ్రామ శివారులోని నంబయ్య గుట్ట సమీపంలో కొందరు చిన్నారులు సీతాఫలాల కోసం వెళ్లారు. అక్కడ గుర్తు తెలియని మహిళ మృతదేహం(35) కన్పించడంతో భయంతో పరుగులు తీసి స్థానిక రైతులకు తెలిపారు. వెంటనే మృతదేహం వద్దకు చేరుకున్న గ్రామస్తులు, పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనాస్థలానికి షాద్‌నగర్ ఏసీపీ రంగాస్వామి, షాద్‌నగర్ రూరల్ సీఐ సత్యనారాయణ, కేశంపేట ఎస్ఐ రాజ్‌కుమార్‌తో పాటు క్లూస్‌టీం చేరుకొని వివరాలు సేకరించారు. కుళ్లిన స్థితిలో మృతదేహం ఉండడంతో దాదాపు ఐదు రోజులు క్రితం చనిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతదేహానికి సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు తెలియరాలేదు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతదేహం లభ్యమైన స్థలంలో మద్యంబాటిల్ ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

పెళ్లి పేరిట నమ్మించి.. డబ్బులు కాజేసి..

మ్యాట్రిమోనీ అమ్మాయిలను మోసగించిన వ్యక్తి అరెస్టు

సాక్షి, సిటీబ్యూరో: డేటింగ్ యాప్‌లలో నకిలీ ప్రొఫైల్స్ పెట్టి, పెళ్లి చేసుకుంటానని అమ్మాయిలను నమ్మించి మోసాలకు పాల్పడుతున్న ఘరానా మోసగాణ్ని సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళితే... ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లాకు చెందిన చిన్నిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి పలు డేటింగ్ యాప్‌లలో సందీప్ సన్నీ పేరుతో నకిలీ ప్రొఫైల్ సృష్టించాడు. ఆకర్షితురాలైన ఓ బాధితురాలికి గూగుల్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌నని నమ్మించాడు. స్నేహం పేరుతో బంధాన్ని ప్రారంభించి తర్వాత ప్రేమ, పెళ్లి వరకూ తీసుకెళ్లాడు. వ్యక్తిగత, కుటుంబ కష్టాలు ఉన్నాయని కట్టుకథలు చెప్పి బాధితురాలి నుంచి రూ.6.41 లక్షలు వసూలు చేశాడు. కొట్టేసిన సొమ్మును మేజిస్టిక్ ఫ్రైడ్, క్యాసినో ఫ్రైడ్ వంటి ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లలో పెట్టి పోగొట్టుకున్నాడు. మోసపోయానని గ్రహించిన బాధితురాలు ఫిర్యాదు చేయగా, పోలీసులు సాంకేతిక ఆధారాలతో నిందితుడిని అరెస్టు చేశారు. సెల్‌ఫోన్, సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు.

ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్ల సస్పెన్షన్

సివిల్ తగాదాలో తలదూర్చినందుకే...

విజయనగర్‌కాలనీ: సివిల్ తగాదా విషయంలో తలదూర్చి డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలతో టప్పాచబుత్ర పోలీస్‌స్టేషన్ ఎస్ఐతోపాటు ఇద్దరు కానిస్టేబుళ్లను మంగళవారం నగర పోలీస్ కమిషనర్ సస్పెండ్ చేశారు. ఈ నెల 4వ తేదీన సుల్తాన్‌బజార్‌కు చెందిన మనీష్ అనే మందుల వ్యాపారిని ఎటువంటి ఫిర్యాదు లేకుండానే ఇంట్లో నుంచి పోలీసులు తీసుకువెళ్లారు. ఈ విషయమై బాధితుడి కుటుంబసభ్యులు పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. పోలీస్‌స్టేషన్‌కు కాకుండా ఇతర ప్రాంతానికి తీసుకువెళ్లారని బాధితులు వాపోయారు. ఉన్నతాధికారులు కేసును సీరియస్‌గా తీసుకుని విచారించారు. ఫిర్యాదులో నిజానిజాలు గ్రహించిన ఉన్నతాధికారులు ఎస్ఐ ఆదిల్ రియాజ్, పోలీస్ కానిస్టేబుల్ రాజేష్, బాలరాజులపై సస్పెన్షన్ వేటు వేశారు.